ప్రజాశక్తి
మంగళవారం 12 సెప్టెంబర్ 2023
5
పార్వతీపురం మన్యం

అర్జీలను సత్వరమే పరిష్కరించాలి : కలెక్టర్

ప్రజాశక్తి - పార్వతీపురం

జగనన్నకి చెబుదాం కార్యక్రమానికి ప్రజల నుంచి వచ్చిన వినతులను సత్వరమే నాణ్యమైన పరిష్కారం చూపాలని కలెక్టర్ నిశాంత్ కుమార్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో కలెక్టర్ నిశాంత్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మండలంలో జరుగుతున్న జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో వచ్చిన వినతులు శాఖల వారీగా సత్వరం పరిష్కరించాలని సూచించారు. జాయింట్ కలెక్టర్ ఆర్.గోవిందరావు, ఐటిడిఎ ప్రాజెక్ట్ అధికారి సి.విష్ణు చరణ్, డిఆర్ఒ జె.వెంకటరావుతో కలిసి ప్రజలు నుండి అర్జీలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ప్రజలు పలు సామాజిక, వ్యక్తిగత అంశాలపై 69 అర్జీలు అందజేశారు. కార్యక్రమంలో జిల్లాలోని అన్నిశాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

బంద్ పాక్షికం

భగ్నం చేసిన పోలీసులు • పలువురు టిడిపి నాయకులు అరెస్టు

టిడిపి అధినేత మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు అరెస్టుకు నిరసనగా ఆ పార్టీ పిలుపునిచ్చిన రాష్ట్ర వ్యాప్త బంద్ జిల్లాలో పాక్షికంగా జరిగింది. ముందస్తుగానే పోలీసులు టిడిపి నాయకులను గృహనిర్బంధం చేయడం, 144 సెక్షన్ విధించడం తదితర కారణాల రీత్యా ప్రశాంతంగా జరిగింది. పలుచోట్ల ఆందోళనలు చేయగా, నాయకులను అరెస్టు చేశారు.

సాలూరులో నిరసన తెలుపుతున్న భంజ్‌దేవ్‌ను లాక్కెళ్తున్న పోలీసులు

గుమ్మలక్ష్మీపురంలో నిరసన తెలుపుతున్న జగదీశ్వరిని, నాయకులను స్టేషన్‌కు తరలిస్తున్న పోలీసులు

ప్రజాశక్తి -పార్వతీపురం రూరల్

పార్వతీపురంలో సోమవారం వేకువ జాము నుంచి పెద్ద ఎత్తున పోలీసులు, రిజర్వు పోలీసులు ఆర్టీసీ కాంప్లెక్స్‌కు చేరుకొని భారీ బందోబస్తు మధ్య బస్సులు నడిచే ఏర్పాట్లు చేశారు. అనంతరం పార్వతీపురం నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి బోనెల విజయచంద్ర ఆధ్వర్యంలో పెద్ద సంఖ్యలో టిడిపి కార్యకర్తలు ఆర్‌టిసి కాంప్లెక్స్ కూడలిలో ఘోరావ్ చేయగా, వారి అందరినీ అరెస్టు చేసి, రూరల్ పోలీస్ స్టేషన్‌కు తరలించి 16 మందిని అరెస్టు చూపారు. అనంతరం పార్వతీపురం ప్రధాన రహదారిపై కార్యకర్తలతో కలిసి నిరసన తెలియజేస్తున్న మాజీ ఎమ్మెల్సీ ద్వారపురెడ్డి జగదీష్‌తో పాటు ఇతర నాయకులను అదుపులోకి తీసుకుని పార్టీ కార్యాలయానికి తరలించి వారిని నిర్బంధించారు. మాజీ ఎమ్మెల్యే బొబ్బిలి చిరంజీవులు తన అనుచరులు, కార్యకర్తలు, టిడిపి అభిమానులతో కలిసి ఆర్టీసీ కాంప్లెక్స్ ఆవరణలో నిరసనకు దిగగా వారిని కూడా అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఏది ఏమైనప్పటికీ జిల్లా కేంద్రంలో టిడిపి నిర్వహించాల్సిన బంద్‌ను పోలీసులు భగ్నం చేశారు. కార్యక్రమంలో సిఐ కృష్ణారావు, పట్టణ రూరల్ ఎస్సైలు దినకర్, సింహాచలం, ఎఎస్ఐ శ్యామ్ కుమార్ పాల్గొన్నారు.

గుమ్మలక్ష్మీపురం : టిడిపి అధినేత చంద్రబాబు నాయుడును వెంటనే విడుదల చేయాలని కురుపాం నియోజకవర్గం ఇన్‌ఛార్జి తోయక జగదీశ్వరి ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు చేపట్టారు. ఎల్విన్ పేట నుంచి గుమ్మలక్ష్మీపురం వరకు ర్యాలీ నిర్వహించారు. సిఎం డౌన్ డౌన్, వుయ్ వాంట్ జస్టిస్, చంద్రబాబును వెంటనే విడుదల చేయాలి అంటూ నినాదాలు చేశారు. టిడిపి బంద్‌కు పిలుపునివ్వడంతో గుమ్మలక్ష్మీపురం, ఎల్విన్‌పేట గ్రామాల్లో షాపులు మూతపడ్డాయి. స్థానిక ఆర్టీసీ కాంప్లెక్స్ ఆవరణంలో టిడిపి నాయకులు బైఠాయించి నిరసన తెలిపారు. ఈ మేరకు పోలీసులు ఇంచార్జి జగదీశ్వరితో పాటు మండల కార్యదర్శి పోలూరు శ్రీనివాసరావు, నాయకులను అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు సొంటేన రాజేష్, అడ్డాకుల నరేష్, జానకి తదితరులు ఉన్నారు.

కురుపాం : చంద్రబాబునాయుడు అరెస్టును నిరసిస్తూ స్థానిక బస్ స్టాండ్ వద్ద టిడిపి జిల్లా మాజీ గ్రంథాలయ చైర్మన్ దత్తి లక్ష్మణరావు ఆధ్వర్యంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు నల్ల కండువాలు ధరించి నిరసన చేపట్టారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ కెవి కొండయ్య, టిడిపి నాయకులు పద్మావతి, లావణ్య, సువ్వాన గోవిందరావు, చందక రామకష్ణ, రవణమూర్తి, సుకేష్ చంద్రపండా తదితరులు పాల్గొన్నారు.

గరుగుబిల్లి : చంద్రబాబు నాయుడు అరెస్టును నిరసిస్తూ యర్రన్న గుడి జంక్షన్ వద్ద టిడిపి శ్రేణులు బంద్ పాటించాయి. రావివలస జంక్షన్ వద్ద బంద్ నిర్వహించారు. కార్యక్రమంలో కోట భరత్, ఆర్నెపల్లి గంగాధర్ నాయుడు, గొర్లి కిషోర్, గంట సేతం నాయుడు, భానుమూర్తి, సత్యనారాయణ గారు పార్టీ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

సీతానగరం : స్థానిక హనుమాన్ జంక్షన్ నుంచి బజార్ వరకు టిడిపి ర్యాలీ నిర్వహించింది. బ్యాంకులో దుకాణాలు మూతపడ్డాయి. కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్ష కార్యదర్శులు కొల్లి తిరుపతిరావు, రౌతు వేణుగోపాల్ నాయుడు, ఎస్.హరిగోపాలరావు, బి.శ్రీనివాసరావు, కె.రామకృష్ణ, ఎస్ శ్రీనివాసరావు, బి.వెంకటనాయుడు, బి.ఫకీరునాయుడు, ఆర్.సింహాచలం, పి.ఉమామహేశ్వరరావుతో పాటు పలు గ్రామాలకు చెందిన తెలుగుదేశం కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు. జొన్నాడ కేరెజమ్మ, గరికయ్య, ఎస్.సత్యనారాయణ, పి.సత్యనారాయణ, బి.లక్ష్మణరావు, తిరుపతిరావు పాల్గొన్నారు

సాలూరు: మాజీ సిఎం చంద్రబాబు నాయుడు అరెస్టుకు నిరసనగా మాజీ ఎమ్మెల్యే ఆర్పీ భంజ్ దేవ్ ఆధ్వర్యాన టిడిపి నాయకులు కార్యకర్తలు వెంకటేశ్వరా డీలక్స్ సెంటర్‌లో జాతీయ రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. దీంతో సిఐ శ్రీనివాసరావు ఆధ్వర్యాన పోలీసులు అక్కడకు చేరుకుని సెక్షన్ 30 అమల్లో ఉన్న కారణంగా సామూహిక నిరసన, ఆందోళన కార్యక్రమాలు చేయరాదని చెప్పారు. ఆందోళనకారులను రోడ్డుపై నుంచి లాక్కుని వెళ్లారు. కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు ఎ.పరమేష్,మాజీ అధ్యక్షులు చోడవరపు గోవింద రావు, పట్టణ నాయకులు కొనిసి చిన్ని,పప్పల మోహనరావు పాల్గొన్నారు. అలాగే నియోజకవర్గ ఇన్చార్జి సంధ్యారాణి ఆధ్వర్యాన టిడిపి నాయకులు, కార్యకర్తలు నిరసన ర్యాలీ నిర్వహించారు. చంద్రబాబు అరెస్టు అక్రమమని, సిఎం డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేశారు. కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షుడు నిమ్మాది తిరుపతిరావు,మాజీ కౌన్సిలర్ అప్పయ్యమ్మ పాల్గొన్నారు.

కొమరాడ : మండలంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు ఆయా గ్రామాల్లో ఉన్న దుకాణాలు, పాఠశాలలను మూసివేసి బంద్‌కు సహకరించాలని కోరుతూ ముగించారు. అరకు పార్లమెంటరీ టిడిపి ఎస్టీ సెల్ ప్రధాన కార్యదర్శి బిడ్డిక తమ్మయ్య ఆధ్వర్యంలో అంతర్రాష్ట్ర రహదారిపై నిరసన తెలిపి ర్యాలీ నిర్వహించారు.

అనంతరం పోలీసులు వారిని అడ్డుకున్నారు. కార్యక్రమంలో నాయకులు ఎం.వెంకటనాయుడు, ఎం.శశిభూషణరావు, కె.అచ్చుతారావు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

చంద్రబాబు బయటకు వచ్చేవరకు రిలే నిరాహార దీక్షలు

చంద్రబాబునాయుడు జైలు నుంచి బయటకు వచ్చేవరకూ రిలే నిరాహార దీక్షలు చేపడతామని టిడిపి అరకు పార్లమెంట్ ఎస్టీ సెల్ ప్రధాన కార్యదర్శి బిడ్డికి తమ్మయ్య తెలిపారు. మంగళవారం నుంచి మండల కేంద్రంలో రిలే దీక్షలు చేపడతానని దీనికి అనుమతులు మంజూరు చేయాలని ఎస్ఐ జగదీష్‌నాయుడుకు కు వినతిపత్రం అందజేశారు. మండలంలోని కార్యకర్తలు, నాయకులు రిలే నిరాహార దీక్షలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

మక్కువ : చంద్రబాబు నాయుడు అరెస్టును ఖండిస్తూ మండల టిడిపి పార్టీ నిరసన చేపట్టింది. ఆ పార్టీ నాయకులు మావుడి ప్రసాదరావు నాయుడు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. నిరసనను పోలీసులు అడ్డుకొని ప్రసాద్‌నాయుడును హౌస్ అరెస్ట్ చేశారు కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి బి.గౌరీశంకర్రావు, నాయకులు పాల్గొన్నారు.

వీరఘట్టం : చంద్రబాబు నాయుడు అరెస్టుకు నిరసనగా స్థానిక అంబేద్కర్ జంక్షన్ వద్ద రోడ్డుపై టిడిపి నాయకులు బైఠాయించారు. కార్యక్రమంలో నియోజకవర్గ బాధ్యులు నిమ్మక జయకష్ణ, మండల అధ్యక్షులు ఉదయాన ఉదయభాస్కర్, బల్ల హరిబాబు, నాయకులు పరిచర్ల వెంకటరమణ, మాచర్ల అనిల్, ఎన్.శశికుమార్, ఉమామహేశ్వరరావు, కృష్ణ, ఎ.కుమారస్వామి, బి.నీలకంఠం నాయుడు, కె.జనార్ధనరావు, తాతబాబు, కార్యకర్తలు ,అభిమానులు, పాల్గొన్నారు.

టిడిపి నాయకుల అరెస్టు అక్రమం

సాలూరు: చంద్రబాబునాయుడు అరెస్టుకు నిరసనగా శాంతియుతంగా నిరసన ర్యాలీ, ఆందోళన చేస్తున్న టిడిపి నాయకులను అరెస్టు చేయడం అక్రమమని సిపిఎం జిల్లా కార్యదర్శి రెడ్డి వేణు అన్నారు. సోమవారం పట్టణంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో నిరసన తెలిపే హక్కు అందరికీ వుందని, అలాంటి సందర్భంలో టిడిపి నాయకులను గృహ నిర్బంధంలో ఉంచడం, అరెస్టు చేయడం సరికాదని అన్నారు. అరెస్టు చేసిన వారిని విడుదల చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి రెడ్డి వేణు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిపిఎం పట్టణ కార్యదర్శి ఎన్వైనాయుడు, మండల కార్యదర్శులు ఎం.శ్రీనివాసరావు, కోరాడ ఈశ్వరరావు పాల్గొన్నారు.

చంద్రబాబు అరెస్టు అనైతికం : ఆర్‌పిఐ

సాలూరు : చంద్రబాబు నాయుడును అనైతిక పద్ధతిలో అరెస్టు చేయడం సరికాదని రిపబ్లికన్ పార్టీ నాయకులు గొంప ప్రకాశరావు అన్నారు. సోమవారం ఆయన విడుదల చేసిన ఒక ప్రకటనలో మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం హయాంలో అరాచకాలు, భూకబ్జాలు హద్దు మీరుతున్నాయని అన్నారు. అక్రమాలను ప్రశ్నించే ప్రతిపక్ష పార్టీల గొంతు నొక్కాలని వైసిపి ప్రభుత్వం చూస్తోందన్నారు. ఈ విధానాలు మార్చుకోకపోతే ప్రజలు రానున్న ఎన్నికల్లో తగిన బుద్ధి చెబుతారని గొంప ప్రకాశరావు ఆ ప్రకటనలో హెచ్చరించారు.

గుమ్మలక్ష్మీపురంలో బంద్ కారణంగా మూతబడిన వాణిజ్య సముదాయం

పార్వతీపురంలో అంతర్‌రాష్ట్ర రహదారిపై బైఠాయించిన టిడిపి నాయకులు, కార్యకర్తలు

వీరఘట్టంలోని అంబేద్కర్ జంక్షన్‌లో నిరసన తెలుపుతున్న టిడిపి నాయకులు

ఆసుపత్రి ఆధునీకరణ పనులను పరిశీలిస్తున్న కలెక్టర్ నిశాంత్‌కుమార్

నెలాఖరుకు జిల్లా కేంద్రాస్పత్రి ఆధునీకరణ పూర్తి చేయాలి

ప్రజాశక్తి -పార్వతీపురంరూరల్

సెప్టెంబరు నెలాఖరు నాటికి జిల్లా ఆసుపత్రి వివిధ విభాగాల ఆధునీకరణ పనులు పూర్తి చేసి వైద్య సేవలందించేందుకు వినియోగంలోకి తీసుకురావాలని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ అన్నారు. జిల్లా ఆసుపత్రిలో చేపడుతున్న ఆధునీకరణ పనులను సోమవారం పరిశీలించారు. ఔట్ పేషెంట్, ఆపరేషన్ థియేటర్ విభాగాలను రూ.30 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టిన మరమ్మతు పనులను నిశితంగా పరిశీలించి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోగులకు మరింత సౌకర్యాలు కల్పించి వైద్య సేవలు పూర్తి స్థాయిలో అందించేందుకు ప్రత్యేక పర్యవేక్షణతో త్వరితగతిన పనులు చేపట్టాలని ఎపి ఎంఎస్ఐడిసి ఉప కార్యనిర్వాహక ఇంజనీరు బి.ప్రసన్న కుమార్‌ను ఆదేశించారు. ఇప్పటికే ఓపి విభాగం పనులు పూర్తయ్యాయని, ఎలక్ట్రికల్, పెయింటింగ్ పనులు పూర్తి కావాల్సి ఉందని కలెక్టర్‌కు డిఇ వివరించారు. భవిష్యత్‌లో భవనం లీకేజులు, మరమ్మతులు అవసరం లేకుండా నాణ్యతా ప్రమాణాలు పాటించాలని కలెక్టర్ సూచించారు. మరుగుదొడ్ల నిర్మాణం, ఫ్లోరింగ్ తదితర పనులను పరిశీలించి సంతప్తి వ్యక్తం చేశారు. కార్యక్రమంలో జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ బి.వాగ్దేవి, వైద్యులు డాక్టర్ పి.రవికుమార్, డాక్టర్ శేష గిరి, ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ ఆర్‌ఐ ఆత్మహత్యాయత్నం

కుటుంబ పరిస్థితులా? పాలకుల వేధింపులా?

ప్రజాశక్తి - సాలూరు

స్థానిక మున్సిపల్ రెవెన్యూ అధికారి టి.రమేష్ ఆత్మహత్యాయత్నానికి పాల్పడినట్లు ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఆయన శుక్రవారం విజయనగరంలో తన ఇంట్లో పురుగుల మందు తాగి ఆత్మహత్యకు ప్రయత్నించినట్లు తెలుస్తోంది. ప్రస్తుతం ఆయన ఒక ప్రయివేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. గత కొంతకాలంగా ఆర్వో రమేష్ ఆరోగ్యపరంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇక్కడ నుంచి బదిలీ చేయించుకోవడానికి ప్రయత్నాలు చేసినా ఫలితం లేకపోవడంతో తీవ్ర నిరాశకు గురయ్యారు. అయితే ఆయన ఆత్మహత్యాయత్నానికి బలమైన కారణం ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది. కొద్దిరోజుల క్రితం పురపాలక ముఖ్య నేత ఒకరు ఆయనపై ఒత్తిడి పెంచినట్లు సమాచారం. పట్టణంలో ఒక ఇంటి పేరు మార్పునకు సంబంధించి తన సిఫార్సు అమలు చేయాలని ఆ నేత డిమాండ్ చేశారనే వాదనలు వినిపిస్తున్నాయి. సాధ్యం కాని పని చెప్పి అమలు చేయాలని ఒత్తిడి పెంచడంపై ఆర్వో రమేష్ తీవ్ర మనస్థాపానికి గురైనట్లు తెలుస్తోంది. సాధారణంగా ఒకరి పేరిట ఉన్న ఇంటిని మరొకరి పేరు మీదకు మార్చాలంటే దానికి సంబంధించిన ఆధారాలు సమర్పించాల్సి ఉంటుంది. అవేవీ లేకుండానే ఇంటి పేరు మార్పు చేయాలని ఒత్తిడి చేయడంతో ఆయన ఆత్మహత్యాయత్నానికి పాల్పడినట్లు మున్సిపల్ వర్గాల్లో గుసగుసలు వినిపిస్తున్నాయి.

జగనన్న ఆరోగ్య సురక్షకు ఏర్పాట్లు : కలెక్టర్

ప్రజాశక్తి - పార్వతీపురం

జగనన్న ఆరోగ్య సురక్ష పథకం నిర్వహణకు అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ అధికారులను ఆదేశించారు. జగనన్న ఆరోగ్య సురక్ష పథకంపై జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సోమ వారం సమావేశం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఇంటింటికీ వెళ్లి ప్రజల ఆరోగ్య అవసరాలను గుర్తించడం, అవసరమైన వారికి గ్రామాల్లోనే ఆరోగ్య శిబిరాలు నిర్వహించి వైద్యం అందించడం, పెద్దాస్పత్రులకు సిఫార్సు చేయడం లక్ష్యంగా జగనన్న ఆరోగ్య సురక్ష పథకాన్ని రూపకల్పన చేశారని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో భాగంగా వాలంటీర్లు వారి పరిధిలోని అన్ని కుటుంబాలను సందర్శిస్తారన్నారు. ఇంట్లో ఆరోగ్య సమస్యలు ఉన్నవారిని గుర్తించి ఎఎన్ ఎంలు, క్లస్టర్ హెల్త్ ఆఫీసర్లకు సమాచారం ఇస్తారని చెప్పారు. ఎఎన్ఎంలు, సిహెచ్ఒలు ఇంటింటికీ వెళ్లి, అవసరమైన వైద్య పరీక్షలు నిర్వహిస్తారని వెల్లడించారు. గ్రామాల్లో, వార్డుల్లో వైద్య శిబిరాలు నిర్వహిస్తారని చెప్పారు.ఈ వైద్య శిబిరాలకు స్పెషలిస్టు డాక్టర్లు ఇద్దరు, మండలంలోని పిహెచ్‌సి డాక్టర్లు ఇద్దరు హాజరు అవుతారని, రోగులకు అక్కడికక్కడే శిబిరంలో చికిత్స అందజేస్తారని అన్నారు. ఆరోగ్య సలహాలు సూచనలు ఇస్తారని చెప్పారు. అవసరమైన వారిని పెద్ద ఆస్పత్రుల్లో చికిత్స కోసం సిఫారసు చేస్తారని వెల్లడించారు. ఆరోగ్య శిబిరాలకు ఆరోగ్యశ్రీ నెట్‌వర్క్ ఆస్పత్రుల నుండి ఒక స్పెషలిస్టు డాక్టర్ హాజరవుతారని చెప్పారు. నెల రోజులపాటు ప్రతి రోజూ శిబిరాలు జరుగుతాయన్నారు. మండలానికి ఒక గ్రామం చొప్పున రోజూ వైద్య శిబిరాలు కొనసాగుతాయని వెల్లడించారు. దీనివల్ల గ్రామాలు, వార్డుల్లో ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్నవారికి గ్రామాల్లోనే స్పెషలిస్టు వైద్యులతో సత్వర వైద్యం అందుతుందని పేర్కొన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. మండలాలలో తహశీల్దార్, ఎంపిడీవో, పీహెచ్‌సీల వైద్యాధికారులను కార్యక్రమ నిర్వహణకు బాధ్యత తీసుకోవాలని ఆదేశించారు. పట్టణ ప్రాంతాల్లో మున్సిపల్ కమిషనర్, ఆరోగ్య అధికారి, యూపీహెచ్‌సీ వైద్యాధికారులను బాధ్యులను చేస్తున్నామన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ నిశాంత్‌కుమార్

అందుబాటులో మందులు, వైద్య పరికరాలు

వైద్య శిబిరం జరుగుతున్న ప్రతి చోటా ఔషధాలు అందుబాటులో ఉంచాలని ఆయన ఆదేశించారు. అన్ని రకాల వైద్య పరికాలను అందుబాటులో ఉంచాలన్నారు. ఈ కార్యక్రమంపై వాలంటీర్లు, ఏఎన్ ఎంలు, సీహెచ్‌వోలకు ప్రత్యేక శిక్షణ వెంటనే ఇవ్వాలని చెప్పారు. శిబిరాలకు వచ్చిన రోగులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని ఆయన సూచించారు. వైద్య పరీక్షలు పక్కాగా జరగాలన్నారు. ఆయా విభాగాలు సమన్వయంతో పనిచేసి ప్రజలకు మెరుగైన ఆరోగ్య సేవలను అందించాల్సిన బాధ్యత అందరిపై ఉందని చెప్పారు.

16 నుంచి ఎఎన్ఎంల సందర్శన

ఇంటింటికి వాలంటీర్ల సందర్శన ఈనెల 15 నుంచి మొదలు కావాలని ఆయన చెప్పారు. ఎఎన్ఎంల సందర్శన ఈనెల 16న ప్రారంభంకావాలన్నారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ ఆర్.గోవింద రావు, పార్వతీపురం ఐటిడిఎ పిఒ సి.విష్ణుచరణ్, డిఆర్ఒ జె.వెంకటరావు, డిఆర్‌డిఎ, డ్వామా పీడీలు పి.కిరణ్ కుమార్, కె.రామచంద్రరావు, మున్సిపల్ కమిషనర్ జె.రామ అప్పల నాయుడు, జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ జె.ఎల్.ఎన్ మూర్తి, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

రాలిపోతున్న పసిమొగ్గలు

అనారోగ్యంతో నెల రోజుల్లో నలుగురు విద్యార్థులు మృతి

చరణ్‌తేజ్ (ఫైల్)

ప్రమీల (ఫైల్)

ప్రజాశక్తి - గుమ్మలక్ష్మీపురం

ఉన్నత చదువులు చదవాలని, ఉద్యోగం చేసి తల్లిదండ్రుల కష్టాలు తీర్చాలని కన్న ఆ గిరిజన విద్యార్థులు కలలు కలలుగానే మిగిలిపోయాయి. చదువుకునే పసి ప్రాయంలో వివిధ వ్యాధులతో అనారోగ్యం బారినపడి నిండు నూరేళ్లు జీవించాల్సిన పసి మొగ్గలు పదహారేళ్లకే మృత్యుడికి చేరుతున్నారు. దీంతో ఆ ఇంట విషాదాన్ని నింపుతున్నారు. జిల్లాలో నెల రోజుల్లో నలుగురు గిరిజన విద్యార్థులు అనారోగ్య బారిన పడి మతి చెందడం బాధాకరం.

మండలంలోని భద్రగిరి ఎపి ఆర్ కళాశాలలో ఇంటర్ ఫస్ట్ ఇయర్ విద్యార్థి ఆరిక చరణ్ తేజ్ శనివారం మరణించాడు. రేగిడి గిరిజన సంక్షేమ బాలికల ఉన్నత ఆశ్రమ పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న హిమరిక ప్రమీల పది రోజుల కిందట బ్రెయిన్ క్యాన్సర్ తో బాధపడుతూ మతి చెందింది. సీతంపేట మండలం పెద్దపొల్లంకి వలసకు చెందిన బిడ్డిక కార్తికేయ(7) అనే చిన్నారి ఆగష్టులో మలేరియా బారిన పడి మృత్యువాతపడ్డాడు. అలాగే మక్కువ మండలం ఎర్రసామంతవలస ఆశ్రమ పాఠశాలలో పదో తరగతి చదువుతున్న బిడ్డిక మహేంద్ర జ్వరంతో బాధపడుతూ మృతి చెందాడు.

వైద్యం కోసం.....

పార్వతీపురం ఐటిడిఎ పరిధిలోని 55 ఆశ్రమ పాఠశాలలు, వసతి గృహాలు, సీతంపేట ఐటిడిఎ పరిధిలో 43 ఆశ్రమ పాఠశాలల్లో వేలాదిమంది విద్యార్థులు చదువుతున్నారు. వర్షాకాలం వచ్చిందంటే చాలు విద్యార్థులు అనారోగ్యంతో బాధపడుతూ సమీపంలోని ఆసుపత్రులకు వెళ్లడం పరిపాటిగా మారింది. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, సామాజిక ఆరోగ్య కేంద్రాలకు వైద్యం కోసం వస్తున్న వారిలో ఎక్కువమంది విద్యార్థులు కనిపిస్తున్నారు. వసతి గృహాల్లో ఆరోగ్య కార్యకర్తల పోస్టుల్లేక విద్యార్థులు వైద్యం కోసం బయట ప్రాంతాలకు వెళ్లాల్సి వస్తుందని తల్లిదండ్రులు, విద్యార్థి సంఘం నాయకులు చెబుతున్నారు.

ఆసుపత్రుల్లో వైద్య సేవలు అంతంత మాత్రమే....

జిల్లాలోని ఏజెన్సీ ప్రాంతాల్లో ఉన్న సామాజిక ఆరోగ్య కేంద్రాలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో వైద్య సేవలు మెరుగుపడలేదు. ఆసుపత్రుల్లో సిబ్బంది కొరత లేకుండా ప్రభుత్వం చర్యలు చేపడుతున్న రోగులకు అన్ని రకాలైన వసతులు కల్పించడంలో మాత్రం ప్రాధాన్యత ఇవ్వడం లేదు. దీంతో వైద్యం అందరం ద్రాక్షగానే మిగిలిపోతుంది. దీంతో వైద్యం కోసం వెళ్తున్న విద్యార్థులకు సాధారణ పరీక్షలతోనే సరిపెడుతున్నారు. అత్యవసర పరిస్థితుల్లో వైద్యం కోసం పార్వతీపురం, విజయనగరం విశాఖపట్నం వంటి దూర ప్రాంతాలకు తరలిస్తున్నారు. సకాలంలో వైద్యం అందక మరణించిన విద్యార్థులు ఎంతోమంది ఉన్నారు.

అంతంత మాత్రం మెనూ ఛార్జీలు

రోజురోజుకు నిత్యవసర ధరలు ఆకాశాన్ని అంటుతున్న విద్యార్థులకు పెడుతున్న భోజనానికి చార్జీలు అంతంత మాత్రం ఉండడంతో విద్యార్థులకు పౌష్టికాహారం పూర్తిస్థాయిలో అందడం లేదు. మరోవైపు మెస్ బిల్లులు నెలల తరబడి పెండింగ్‌లో ఉండడంతో వసతి గృహ సంరక్షకులకు భారంగా మారుతుంది. సొంత డబ్బులు పెట్టుకుని, చాలని పరిస్థితుల్లో అప్పులు చేసి విద్యార్థులకు భోజనాలు అందించే పరిస్థితి కనిపిస్తోంది. మరోవైపు ఆశ్రమ పాఠశాలలు, వసతి గృహాల్లో వంట చేసేందుకు సిబ్బంది కొరత ఎక్కువగా వెంటాడుతుంది. వందలాది మంది విద్యార్థులకు ఒకరో, ఇద్దరో ఉండడంతో చేసేదిలేక వార్డెన్లు మరో ఇద్దరు, ముగ్గుర్ని అదనంగా నియమించుకుని వారికి వేతనాలు చెల్లిస్తున్నారు. ఇది కూడా వార్డెన్లకు భారంగా మారింది. ఐటిడిఎ అధికారులు స్పందించి సిబ్బంది నియామకానికి కూడా పూర్తిస్థాయిలో చర్యలు చేపట్టవలసిన అవసరం ఉంది.

ఘనంగా జిల్లా స్థాయి యువజనోత్సవాలు

ప్రజాశక్తి - పార్వతీపురంటౌన్

జిల్లా స్థాయి యువజనోత్సవాలు జట్టు ఆశ్రమంలో సోమవారం ఘనంగా జరిగింది. స్థానిక ఎమ్మెల్యే అలజంగి జోగారావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత సృజనాత్మకత పెంపొందించుకోవాలన్నారు. యువతలో ఎంతో సృజనాత్మకత, నైపుణ్యాలున్నాయని వాటికి సరైన విధానంలో పదును పెడితే భవిష్యత్తుకు బంగారు బాటలు పడతాయని తెలిపారు. కష్ట పడితే సాధ్యం కానిదేదీ లేదని ఆయన అన్నారు. విద్యతోపాటు లలిత కళలలో పరిచయం, ప్రవేశం లేదా నిపుణత సాధించడం ఎంతో ఆత్మ సంతృప్తిని, మానసిక స్థైర్యాన్ని ఇస్తుందని ఆయన అన్నారు. సెట్విజ్ సిఇఒ బి.రామగోపాల్ మాట్లాడుతూ యువజనోత్సవాలలో భాగంగా సాంస్కృతిక విభాగంలో జానపద నృత్యాలు (సోలో, బృందం), జానపద గీతాలు (సోలో, బృందం), జీవిత నైపుణ్య విభాగంలో స్టోరీ రైటింగ్ (సోలో), పోస్టర్ మేకింగ్ (సోలో), డిక్లమేషన్ (సోలో), ఫోటోగ్రఫీ (సోలో), వన్ మినిట్ - పర్యావరణ పరిరక్షణపై (సోలో), ఆరోగ్యం, శరీర ధృడత్వం విభాగం లో యోగా ప్రదర్శన (బృందం)పై పోటీలు నిర్వహించారు. జిల్లా స్థాయిలో ప్రథమ స్థానం సాధించిన వారు రాష్ట్రస్థాయి యువజనోత్సవాల్లో, రాష్ట్ర స్థాయిలో ప్రథమ స్థానం సాధించిన వారు జాతీయస్థాయి యువజనోత్సవాల్లో పాల్గొంటారని చెప్పారు. కార్యక్రమంలో జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి లోచర్ల రమేష్, నెహ్రూ యువ కేంద్ర జిల్లా సమన్వయ అధికారి కె.వెంకటఉజ్వల్, పర్యాటక అధికారి ఎన్.నారాయణ రావు తదితరులు పాల్గొన్నారు..

నృత్యం చేస్తున్న గిరిజన విద్యార్థినులు

యువజనోత్సవాలనుద్దేశించి మాట్లాడుతున్న ఎమ్మెల్యే జోగారావు

ప్రజాశక్తి
www.prajasakti.com

అమరుల త్యాగాలు మరువలేనివి

ప్రజాశక్తి- పార్వతీపురంరూరల్

ప్రభుత్వానికి చెందిన అటవీ సంపద పరిరక్షణలో తమ ప్రాణాలను కోల్పోయిన అమరుల త్యాగాలు మరువలేనివని జిల్లా అటవీ శాఖ అధికారిని జిపిపి ప్రసూన అన్నారు. అటవీ శాఖ అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా సోమవారం తన కార్యాలయంలో సిబ్బందితో కలిసి వారి చిత్రపటాలకు ఘన నివాళులు అర్పించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ దాదాపు వందేళ్లుగా అటవీ శాఖకు చెందిన సిబ్బంది రాత్రి పగలు అనకా కష్టపడుతూ అటు వన్యప్రాణుల సంరక్షణలోనూ అటవీ శాఖకు చెందిన విలువైన సంపదను పరిరక్షించడంలోనూ ఎనలేని ధైర్య సాహసాలు ప్రదర్శించి తమ ప్రాణాలను పణంగా పెట్టారని అన్నారు. వారి సేవలను గుర్తు చేసుకుంటూ ప్రతి ఏటా సెప్టెంబరు 11న సంస్మరణ దినోత్సవము జరుపుకుని వారి త్యాగాలను గుర్తు చేసుకోవడం ప్రతి ఒక్క అటవీ శాఖ సిబ్బంది కర్తవ్యమని అన్నారు. అనంతరం పార్వతీపురం పాలకొండ ఫారెస్ట్ రేంజ్ అధికారులు పి.త్రినాధ, పివి శాస్త్రిలు సంస్మరణ దినోత్సవ ప్రాధాన్యతను వివరించారు.

అమరులకు నివాళ్లు అర్పిస్తున్న డిఎఫ్ఒ ప్రసూన, సిబ్బంది

కార్యక్రమంలో సెక్షన్ అధికారులు ఎం.సోమశేఖర్, ఎం.మనోజ్‌కుమార్, ఎస్.గౌరీ శంకర రాజు సిబ్బంది పాల్గొన్నారు.

సాలూరు: జాతీయ అటవీ అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా స్థానిక అటవీ రేంజ్ అధికారి కార్యాలయంలో రేంజ్ అధికారి కె.రామారావు ఆధ్వర్యాన సిబ్బంది నివాళు లర్పించారు. ఈ సందర్భంగా అమరవీరుల చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులు అర్పించారు. విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన అటవీ ఉద్యోగుల సేవలు మరువలేనివని రేంజ్ అధికారి రామారావు అన్నారు. కార్యక్రమంలో అటవీ సెక్షన్ అధికారులు, గార్డులు పాల్గొన్నారు.

వికలాంగ యువతికి వీల్‌చైర్ అందజేస్తున్న జెసి గోవిందరావు, డిఆర్ఒ వెంకటరావు

వికలాంగురాలికి వీల్‌చైర్ అందజేత

ప్రజాశక్తి - బెలగాం

వికలాంగురాలైన లలితకు జాయింట్ కలెక్టర్ ఆర్.గోవిందరావు వీల్‌చైర్‌ను సోమవారం అందజేశారు. బలిజిపేట గ్రామానికి చెందిన బొత్స లలిత జగన్నకు చెబుదాం కార్యక్రమంలో - నాకు నడవడానికి ఇబ్బందిగా ఉన్నందున మూడు చక్రాల సైకిల్ ఇప్పించాల్సిందిగా సోమవారం ఆర్జీ పెట్టారు. జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ వెంటనే స్పందించి మూడు చక్రాల సైకిల్ ను మంజూరు చేశారు. మూడు చక్రాల సైకిల్‌ను జాయింట్ కలెక్టర్ అందజేశారు. కార్యక్రమములో డిఆర్ఒ జె.వెంకట రావు, జిల్లా ప్రతిభా వంతులు వయోవద్ధుల అధికారి పి.వి.రమణ మూర్తి పాల్గొన్నారు.

రోగులతో కిటకిటలాడుతున్న ఆస్పత్రి

రోగులతో కిక్కిరిసిన ఏరియా ఆస్పత్రి

ప్రజాశక్తి - సీతంపేట

ఇటీవల కురిసిన వర్షాలకు స్థానిక ఏరియా ఆసుపత్రి రోగులతో రోగులతో కిక్కిరేసింది. ఒక్కరోజే 500 పైగా ఓపి రావడంతో గమనార్హం. సూపరింటెండెంట్ శ్రీనివాసరావు ఆధ్వర్యాన రోగులకు వైద్యసేవలందిస్తున్నారు. రోగుల తాకిడి రోజు రోజుకు పెరుగుతుంది. వివిధ విభాగాల వైద్యాధికారులు మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నారు.

డివిఇఒ మంజులను సన్మానిస్తున్న కాలేజీ ప్రిన్సిపల్, సిబ్బంది

డివిఇఒకు సన్మానం

ప్రజాశక్తి - బలిజిపేట

ఇటీవల జరిగిన స్వాతంత్ర్య, ఉపాధ్యాయ దినోత్సవాల్లో పురస్కారాలను అందుకున్న డివిఇఒ డి.మంజుల వీణను స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపల్, సిబ్బంది సన్మానించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ ఎం.జ్యోతి మాట్లాడుతూ నైపుణ్యత వృత్తిలో శ్రద్ధ కలిగి ప్రతిరోజు శ్రమిస్తూ కళాశాలలో తన వంతు పాత్రను పోషిస్తూ, నాడు నేడు పనుల్లో తనదైన శైలిలో పనులను సక్రమంగా నడిపించి విజయవంతం చేయించినందుకు అవార్డు అందుకోవడం పట్ల తమ కళాశాల బృందం హర్షం వ్యక్తం చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

బోరును మరమ్మతులు చేయిస్తున్న సర్పంచ్, కార్యదర్శి

కుడ్డపల్లిలో బోరు మరమ్మతు

ప్రజాశక్తి - సీతంపేట

మండలంలోని కుడ్డపల్లిలో పంచాయతీ కార్యదర్శి వై.పాపారావు ఆధ్వర్యంలో బోరు మరమ్మతులు చేశారు. తాగునీటి సమస్యను దృష్టిలో ఉంచుకొని వెంటనే సర్పంచ్, కార్యదర్శి స్పందించి తాగునీటి సమస్యను వెంటనే పరిష్కరించారు. బోరు మరమ్మతులు చేశారు.

కబడ్డీ ఆడుతున్న క్రీడాకారులు

ఆదర్శ పాఠశాలలో మండలస్థాయి క్రీడా పోటీలు

ప్రజాశక్తి - భామిని

స్కూల్ గేమ్ ఫెడరేషన్ మండల స్థాయి క్రీడా పోటీలను సోమవారం స్థానిక ఆదర్శ పాఠశాలలో నిర్వహించారు. అండర్ -17 విభాగంలో 9 గ్రూప్ గేమ్స్, అథ్లెటిక్స్ పోటీలను నిర్వహించారు. ఈ క్రీడలకు మండలంలోని వివిధ పాఠశాలల నుండి 200 మంది విద్యార్థులు హాజరయ్యారు. మంగళవారం అండర్ -14 విభాగంలో పోటీలు నిర్వహిస్తామని నిర్వాహకులు తెలిపారు. ఈ పోటీలను ఎంఇఒ శ్రీనివాసరావు, భాస్కరరావు ప్రారంభించారు. ఈ కార్యక్రమం లో ఆదర్శ పాఠశాల వైస్ ప్రిన్సిపల్ జి.బాబురావు, పిడి జి.శివరాం, ఇతర పిఇటిలు పాల్గొన్నారు.

కఠిన చర్యలు తీసుకోవాలి

బెలగాం : గుమ్మలక్ష్మీపురంమండలంలోని కేదారిపురం కాలనీ గిరిజన సంక్షేమ బాలికల ఆశ్రమ పాఠశాల విద్యార్థినిలను అనధికారికంగా బయట తీసుకువెళ్లిన సంఘటనకు బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని గిరిజన సంక్షేమ సంఘం ఉత్తరాంధ్ర ప్రధాన కార్యదర్శి పాలక రంజిత్ కుమార్ డిమాండ్ చేసారు. ఈమేరకు కలెక్టరేట్ స్పందనలో పార్వతీపురం ఐటీడీఏ పీఓ విష్ణు చరణ్ కు వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కేదారిపురం గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలో ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే కేంద్ర గిరిజన సంక్షేమ శాఖ ఏకలవ్య విద్యార్థులకు డైట్ ఛార్జీలు రూ.1400 నుండి రూ.2215 కు పెంచిన నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం గిరిజన సంక్షేమ ఆశ్రమం, వసతి గహాలు, గురుకుల విద్యార్థులకు డైట్ ఛార్జీలు పెంచి పౌష్టికాహారం, పోషకాహారం అందించాలని కోరారు.

వికలాంగుడికి బుక్‌లెట్‌ను అందజేస్తున్న రాజన్నదొర

చంద్రబాబు అరెస్టుతో ప్రభుత్వానికి సంబంధం లేదు : రాజన్న దొర

ప్రజాశక్తి - మక్కువ

మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అరెస్ట్ రాష్ట్ర ప్రభుత్వానికి సంబంధం లేదని, చట్టప్రకారమే జరిగిందని డిప్యూటీ సీఎం, గిరిజన శాఖ మంత్రి పీడిక రాజన్నదొర అన్నారు. సోమవారం మక్కువలో ఆయన విలేకరులతో మాట్లాడారు. స్కిల్ డెవలప్‌మెంట్ ప్రాజెక్ట్ పేరుతో అక్రమాలకు సంబంధించి 2021లోనే కేసు నమోదు చేసి, దర్యాప్తు చేసిన తర్వాత అరెస్ట్ చేయడం జరిగిందన్నారు. ఉద్దేశపూర్వకంగా చేసిన అరెస్ట్ కాదని, తప్పు చేసిన వారు ఎవరైనా మినహాయింపు ఉండదని, అందరూ న్యాయస్థానం తీర్పును గౌరవించాలన్నారు. అనంతరం మక్కువ మండలంలోని మార్కొండపుట్టి పంచాయతీ పరిధిలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో వైసిపి మండల అధ్యక్షులు మావుడి రంగునాయుడు, జెడ్పీటీసీ శ్రీనివాసునాయుడు వివిధ శాఖల అధికారులు పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు

ఫిర్యాదుల పరిష్కారానికి అధిక ప్రాధాన్యత : ఎస్‌పి

ప్రజాశక్తి- పార్వతీపురంరూరల్

ప్రజా సమస్యల పరిష్కార వేదిక స్పందన కార్యక్రమంలో ఫిర్యాదుల పరిష్కారానికి అధిక ప్రాధాన్యత ఇవ్వాలని ఎస్పీ విక్రాంత్ పాటిల్ అన్నారు. సోమవారం తన కార్యాలయంలో నిర్వహించిన స్పందన కార్యక్రమంలో జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ఫిర్యాదుదారుల నుంచి అర్జీలను స్వీకరించి, అర్జీదారులతో ముఖాముఖి మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకొని, వారి సమస్యలను క్షుణ్ణంగా పరిశీలించారు. కుటుంబ కలహాలు, సైబర్ మోసాలు, తల్లిదండ్రులు వేధింపులు, భర్త/అత్తారింటి వేధింపులు, భూ, ఆస్థి వివాదాలు, నకిలీ పత్రాలు, అధిక వడ్డీలు, ఆన్ లైన్ మోసం, అనధికార చీటీలు, ప్రేమపేరుతో మోసం,ఇతర సమస్యలపై ఫిర్యాదు దారులు స్వేచ్ఛగా విన్నవించుకోగా, వారి సమస్యలపై సంబంధిత పోలీసు అధికారులతో స్వయంగా ఫోన్లో మాట్లాడి సత్వర న్యాయం అందించేలా కషి చేయాలని, బాధితులకు చట్ట పరిధిలో తక్షణ న్యాయం అందించేలా చర్యలు

ఫిర్యాదుదారులతో మాట్లాడుతున్న ఎస్‌పి విక్రాంత్‌పాటిల్

తీసుకోని, తీసుకున్న చర్యలకు సంబంధించిన నివేదికను జిల్లా పోలీసు ప్రదాన కార్యాలయానికి పంపవలెనని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో ఆరు ఫిర్యాదులు అందాయి. ఈ కార్యక్రమంలో దిశా డిఎస్పీ ఎస్ఆర్ హర్షిత, ఎస్బి సిఐ సిఎచ్. లక్ష్మణ, డిసిఆర్‌బి సిఐ ఎన్‌వి ప్రభాకరరావు, సిబ్బంది పాల్గొన్నారు.

ఐటిడిఎ స్పందనకు 24 వినతులు

సీతంపేట : స్థానిక ఐటిడిఎ పిఒ కల్పనా కుమారి ఆధ్వర్యంలో సోమవారం జరిగిన సంధ్పన కార్యక్రమానికి 24 వినతులు వచ్చాయి. వీటిలో పలు వ్యక్తిగత, సామాజిక సమస్యలపై వినతులు అందజేశారు. కార్యక్రమంలో ఎపిఒ రోసిరెడ్డి, డిడి శ్రీనివాసరావు, ట్రైబల్ వెల్ఫేర్ ఇఇ ఎస్.సింహాచలం, డిప్యూటీ డిఎంహెచ్ఒ విజయ పార్వతి, డిప్యూటీ డిఇఒ ఎ.లిల్లీరాణి, సిడిపిఒ రంగ లక్ష్మి, పిఎఒ హరికృష్ణ, పిహెచ్ఒ గణేష్ స్పోర్ట్స్ ఇంచార్జ్ జాకబ్ దయానంద్ తదితరులు పాల్గొన్నారు.

గిరిజనులకు తప్పని డోలీమోత

ప్రజాశక్తి - పాచిపెంట

స్వాతంత్రం వచ్చి 77 ఏళ్లయినా గిరిజన గ్రామాలకు పక్క రహదారి సౌకర్యాలు లేక అనారోగ్య పరిస్థితుల్లో గిరిజనులకు డోలి మోతలు ఇప్పటికీ తప్పడం లేదు. మండలంలోని మూటకూడునుండి గల్లపాడు వరకు సుమారు మూడు కిలోమీటర్ల వరకూ సరైన రోడ్డు సౌకర్యం లేకపోవడంతో అనారోగ్యానికి గురైన మూటకూడుకు చెందిన సేబి నరసయ్యను డోలీపై మైదాన ప్రాంతాలకు తరలించారు. సేవి నరసయ్య జ్వరం, దగ్గు, ఆయాసంతో తీవ్ర అనారోగ్యానికి గురయ్యారు. దీంతో గ్రామస్తులు నరసయ్యను డోలీపై మైదాన ప్రాంతాలకు తీసుకువచ్చి ఆటోపై మెరుగైన వైద్యం కోసం సాలూరు సిహెచ్‌సికి తరలించారు.

కొండపై నుంచి డోలీతో రోగికి ఆస్పత్రికి తరలిస్తున్న గిరిజనులు

17న పిఎం విశ్వకర్మ యోజన ప్రారంభం

ప్రజాశక్తి - పార్వతీపురం

పిఎం విశ్వకర్మ యోజన పథకం ఈ నెల 17న ప్రధాన మంత్రి ప్రారంభిస్తారని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ తెలిపారు. ఈ పథకం కింద 18 రకాల చేతివృత్తుల పనివారు - వడ్రంగి, పడవల తయారీ, కమ్మరి, స్వర్ణకారులు, కుమ్మరి, శిల్పకారులు, చర్మకారులు, చెప్పులు కుట్టేవారు, తాపీ పని చేసేవారు, బుట్టలు, చాపలు, చీపుర్లు నేసేవారు, బొమ్మల తయారీదారులు, క్షురకులు, బట్టలు ఉతికే రజకులు, బట్టలు కుట్టే దర్జీలు, చేప వల తయారీదారులు అర్హులని ఆయన వివరించారు. ప్రధాన మంత్రి విశ్వకర్మ యోజనపై సోమ వారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా స్థాయి అమలు కమిటి సమావేశం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జరిగింది. ఈ పథకం కింద అర్హులైన కుటుంబాల నుండి ఒకరికి గుర్తింపు కార్డు జారీ చేయడం జరుగుతుందన్నారు. గ్రామ స్థాయిలో అర్హులైన అభ్యర్థులు ఆరోజున విశ్వకర్మ యోజన పోర్టల్‌లో ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేయాలని ఆయన సూచించారు. గ్రామ స్థాయి నుంచి అందిన దరఖాస్తులు జిల్లా స్థాయిలో పరిశీలించి, రాష్ట్ర స్థాయికి పంపిస్తామన్నారు. జాతీయ స్థాయిలో పరిశీలించి ఎంపిక చేసిన వారికి గుర్తింపు కార్డు జారీ చేస్తామన్నారు. గుర్తింపు కార్డు జారీ చేసిన వారికి 15 రోజుల వరకు శిక్షణ ఉంటుందని చెప్పారు. జిల్లా నుండి అర్హులైన ప్రతి ఒక్కరూ దరఖాస్తు చేసుకునే విధంగా అవగాహన కల్పించాలని అన్నారు. చేనేత పనివారాలకు ఇది మంచి పథకం అని, దీనిని సద్వినియోగం చేసుకోవాలని ఆయన పేర్కొన్నారు. జిల్లా పరిశ్రమల అధికారి ఎం.వి.కరుణాకర్ పిఎం విశ్వకర్మ యోజన పథకం వివరాలు తెలిపారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ ఆర్.గోవిందరావు, ఐటిడిఎ పిఒ సి.విష్ణుచరణ్, డిఆర్ఒ జె.వెంకట రావు, డిఆర్‌డిఎ, డ్వామా పిడిలు పి.కిరణ్‌కుమార్, కె.రామచంద్ర రావు, మున్సిపల్ కమిషనర్ జె.రామఅప్పల నాయుడు, జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ జె.ఎల్.ఎన్ మూర్తి, పరిశ్రమల శాఖ ఎడి పి.సీతారాము, ఐపిఒ కె.వి.రమణ మూర్తి, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

రక్తహీనత నివారణకు చర్యలు

ప్రజాశక్తి కొమరాడ

గర్భిణులకు, బాలింతలకు, చిన్నారులకు రక్తహీనత నివారణకు ప్రభుత్వం చర్యలు చేపడుతుందని స్థానిక సిడిపిఒ సుగుణ అన్నారు. మండలంలోని కూనేరులో పోషణ మాసోత్స వాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గర్భిణులకు, బాలింతలకు అంగన్వాడి కేంద్రాల ద్వారా పోషకాహా రాన్ని అందిస్తున్నామని, కావున వారు పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ముఖ్యంగా గర్భిణులు, చిన్నారుల్లో రక్తహీనత అధిక శాతంగా ఉన్నాయని రక్తహీనత నివారణకు పోషక ఆహారంతో పాటు ఐరన్ కాల్షియం మాత్రలు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. అంగన్వాడి కేంద్రాల ద్వారా అందించే పోషక ఆహారాన్ని వినియోగించుకొని రక్తహీనత నివారణకు కృషి చేయాల్సిన అవసరం గర్భిణీలకు ఉందన్నారు. రక్తహీనత నివారణకు గర్భిణీలు,

సమావేశంలో మాట్లాడుతున్న సిడిపిఒ సుగుణ

బాలింతలు, చిన్నారులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సెక్టార్ సూపర్వైజర్, సిబ్బంది పాల్గొన్నారు.

ఇంద్రధనస్సు విజయవంతం చేయాలి

ప్రజాశక్తి- పార్వతీపురం రూరల్

వ్యాధినిరోధక టీకాలు శత శాతం లక్ష్యంగా పూర్తి చేయాలని జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి(డిఐఒ) డాక్టర్ టి.జగన్మోహనరావు సూచించారు. ఈ మేరకు ఆయన సంగంవలస, లక్ష్మీ నారాయణపురం గ్రామాల్లో వైద్య సిబ్బంది నిర్వహించిన మిషన్ ఇంద్ర ధనుష్ టీకా కార్యక్రమాన్ని సోమవారం పరిశీలించారు. సర్వేలో ఎంతమంది టీకాకు అర్హులను గుర్తించారు, షెడ్యూలు ప్రకారం టీకా ఎంత మందికి వేస్తున్నారు వివరాలపై సిబ్బందిని ఆరా తీశారు. టీకా కార్డులు, ఆర్‌సిహెచ్ రికార్డుల్లో పిల్లలకు, గర్భిణులకు గతంలో వేసిన టీకా తేదీలు, టీకా గడువు తారీఖులు తనిఖీ చేశారు. క్యారియర్‌లో వ్యాక్సిన్ స్థితిని పరిశీలించారు. యూవిన్ పోర్టల్ సెషన్ వివరాలు పరిశీలించారు. ఈ మేరకు డాక్టర్ జగన్మోహన రావు మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా సోమవారం నుంచి ప్రారంభమైన మిషన్ ఇంద్ర ధనుష్ టీకా కార్యక్రమం ఈ శనివారం వరకు కొనసాగుతుందన్నారు. సోమవారం 64 టీకా కేంద్రాల్లో మిషన్ ఇంద్ర ధనుష్ నిర్వహించామన్నారు. టీకా వేసిన వివరాలన్నీ యూవిన్ పోర్టల్‌లో నమోదు జరుగుతుందన్నారు. ప్రతీ టీకా ఆవశ్యకతను ప్రజలకు వివరించాలన్నారు. కార్యక్రమంలో డెమో వై.యోగీశ్వరరెడ్డి, సూపర్ వైజర్ పార్వతి, వైద్య సిబ్బంది ఉన్నారు.

జగనన్న ఆరోగ్య సురక్ష షెడ్యూల్ తయారు చేయాలి

ప్రజాశక్తి- పార్వతీపురం

జిల్లాలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ఏర్పాట్ల పరిశీలనకు ఫ్యామిలీ డాక్టర్ ప్రోగ్రాం, టిబి స్టేట్ నోడల్ అధికారి డాక్టర్ టి. రమేష్ సోమవారం సందర్శించారు. జిల్లా ఆరోగ్య కేంద్రంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ బి. జగన్నాథరావు ఆధ్వర్యంలో అధికారులు, సిబ్బందితో పలు ఆరోగ్య కార్యక్రమాలపై సమీక్ష జరిపారు. ఈ నెలాఖరు నుండి జరగునున్న జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి ముందస్తుగా ఏ విధంగా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు, మండలాల వారీగా టీములు, ప్రోగ్రాం జరుగు వేదికలు, తారీఖులు, షెడ్యూలు ప్రకారం వేస్తున్న స్పెషలిస్ట్ వైద్యులు, పిహెచ్‌సి వైద్యులు, సిబ్బంది తదితర అంశాలను పరిశీలించి చర్చించారు. అనంతరం డిఎంహెచ్ఒతో కలసి లక్ష్మీ నారాయణపురంలో ఫ్యామిలీ డాక్టర్ ప్రోగ్రాంను తనిఖీ చేశారు. అక్కడ ఒపి నిర్వహణ రికార్డులు, నిర్వహించిన పరీక్షల నివేదికలు పరిశీలించారు. ముఖ్యంగా దీర్ఘకాలిక రోగాలకు సంబంధించి ఎన్‌సిడి - సిడి ఎంత మందికి తనిఖీ చేశారు, వాటి ఆన్లైన్ నమోదు వివరాలు ఎఫ్ డిపి యాప్‌లో పరిశీలించి తక్కువగా నమోదు ఉండడాన్ని చూసి కారణాలపై వైద్య సిబ్బందిని ఆరా తీశారు. గ్రామీణ ప్రజలకు అందుబాటులో వైద్యం అందించే లక్ష్యంగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టిన ఫ్యామిలీ డాక్టర్ ప్రోగ్రాం ను పూర్తి స్థాయిలో నిర్వహించాలని వైద్య సిబ్బందిని ఆదేశించారు. అదేవిధంగా ఆశా కార్యకర్తలకు ఇవ్వబడిన మొబైల్‌లో ఇ- ఆశా యాప్‌లను పరిశీలించి ప్రతి రోజూ లాగిన్ అయి ఆరోగ్య వివరాలు నమోదు చేస్తున్నారా పరిశీలించారు. కార్యక్రమంలో జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ టి. జగన్మోహనరావు, ఎఫ్ డిపి నోడల్ అధికారి డాక్టర్ వినోద్ కుమార్, జిల్లా క్షయ నివారణ అధికారి డాక్టర్ శ్యామ్ కుమార్, వైద్యాధికారి ధరణి, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వైద్యసిబ్బందికి సూచనలు ఇస్తున్న నోడల్ అధికారి రమేష్

ముంపునకు శాశ్వత పరిష్కారం చూపండి

ప్రజాశక్తి - పార్వతీపురం టౌన్

పట్టణానికి ముంపు నుండి శాశ్వత పరిష్కారం చూపాలని జనసేన నాయకులు కోరారు. సోమవారం ఆ పార్టీ నాయకులు వంగల దాలి నాయుడు, అన్నాబత్తుల దుర్గాప్రసాద్ డిఆర్ఒ జె.వెంకటరావును కలెక్టర్ కార్యాలయంలో కలిసి వినతిపత్రం అందించారు. ఇటీవల పట్టణం ముంపునకు గురైన సందర్భాన్ని వివరించారు. పట్టణ మెయిన్ రోడ్డుకు ఇరువైపులా మురుగు కాలువలు ఆక్రమణల వల్ల పూడికతీత పనులు చేపట్టకపోవడంతో కాలువల్లో మురుగునీరు ప్రవహించక ఏమాత్రం వర్షం పడినా వరద నీరు రోడ్డుపైకి వచ్చి ముంపునకు కారణం అవుతుందన్నారు. వరద నీరు బయటకు పోయేందుకు అనువైన వరహాలు గెడ్డ ఆక్రమణలకు మరో కారణమన్నారు.పట్టణంలోని పలు చెరువులు ఆక్రమణలకు గురయ్యాయన్నారు. దీంతో పట్టణంలోని బైపాస్ కాలనీ, మెయిన్ రోడ్, సౌందర్య సినిమా హాలు ప్రాంతం, నెల్లిచెరువుగట్టు, జనశక్తి కాలనీ తదితర ముంపుకు గురైన ప్రాంతాల్లో సీసీ కాలువలు నిర్మించి శాశ్వత పరిష్కారం చర్యలు చేపట్టాలన్నారు. స్పందించిన డిఆర్ఒ వెంకటరావు తగు చర్యలు చేపడతామన్నారు..

ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం

ప్రజాశక్తి - వీరఘట్టం

స్థానిక విద్యాశాఖ కార్యాలయంలో ఉత్తమ ఉపాధ్యాయులుగా అవార్డు గ్రహీతుల సాకేటి రాంబాబు, వన్నల దేవరాజు, వారాడ రాంబాబుకు ఎంఆర్‌సి సిబ్బంది ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎంఇఒలు డి.గౌర్నాయుడు, ఆనందరావు పుష్పగుచ్చం అందజేసి దుశ్శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఎంఆర్‌సి సిబ్బంది పాల్గొన్నారు.



ఉత్తమ ఉపాధ్యాయులను సన్మానిస్తున్న సిబ్బంది

రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్‌కు లక్ష్మి

పూసపాటిరేగ : మండలంలోని పసుపాం హైస్కూల్ విద్యార్థిని జి. లక్ష్మి రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఎంపికైంది. ఈ సందర్భంగా హెచ్ఎం ఆర్. నాగేశ్వరావు మాట్లాడుతూ లక్ష్మి ఈనెల 9న విజయనగరం విజ్జి స్టేడియంలో జరిగిన పోటీల్లో హై జంప్‌లో 1.30 మీటర్లు ఎత్తు దూకి జిల్లా స్థాయిలో ప్రథమంగా నిలిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైందన్నారు. ఈనెల 21 నుండి 23వ వరకు ఏలూరు జిల్లా ఏఎస్ఆర్ స్టేడియంలో జరుగు రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో పాల్గొం టుందన్నారు. సందర్భంగా లక్ష్మిని పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది అభినందించారు.

భోజనాల్లో నాణ్యత లోపిస్తే చర్యలు

బొబ్బిలి : మధ్యాహ్న భోజనాల్లో నాణ్యత లోపిస్తే చర్యలు తీసుకుంటామని మున్సిపల్ కమిషనర్ ఎస్.శ్రీనివాసరావు హెచ్చరించారు. పట్టణంలోని తాండ్రపాపరాయ, నేతాజీ మున్సిపల్ పాఠశాల, ఐటిఐ కాలనీ డిపిఇపి పాఠశాలను సోమవారం సందర్శించి మధ్యాహ్న భోజనం అమలు తీరును పరిశీలించారు. భోజనాల్లో నాణ్యత పాటించాలని, మెనూ ప్రకారం భోజనాలు పెట్టాలని నిర్వాహకులకు సూచించారు. నాడు-నేడు పనులను పరిశీలించారు. పనుల్లో నాణ్యత పాటించి పనులను వేగవంతం చేయాల న్నారు. ఆయనతో టిపిఒ వరప్రసాద్, మున్సిపల్, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు

నేరాలు ఘోరాలు

కాలువలో పడి వ్యక్తి మృతి

ప్రజాశక్తి - వీరఘట్టం

మండల కేంద్రానికి సమీపానున్న ఆరో బ్రాంచ్ పిల్ల కాలువలో పడి పెరిగి వీధికి చెందిన వెన్నెల రాంబాబు (38) మృతి చెందాడు. పోలీసులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. వెన్నెల రాంబాబుకి మూర్ఛ వ్యాధి ఉందని, ఎప్పటిలాగే ప్రతిరోజు కాలువకు వెళ్లి స్నానం చేసుకుని రావడం ఆనవాయితీ. సోమవారం అదేవిధంగా పిల్ల కాలువలో స్నానం చేస్తుండగా మూర్ఛవ్యాధి రావడంతో కాలువలోపడి కానాలోకి కొట్టుకుపోయాడు. దీనివల్ల ఊపిరాడక మృతి చెందినట్లు ఎస్సై ఎం.వెంకటరమణ తెలిపారు. మృతునికి భార్య లక్ష్మి, కుమారుడు, కుమార్తె ఉన్నారు. మృతుడి భార్య లక్ష్మి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

మృతదేహం వద్ద రోధిస్తున్న కుటుంబ సభ్యులు

పుస్తెలతాడుచోరీ

ప్రజాశక్తి -గరుగుబిల్లి

మండలంలోని చినగుడబలో ఆదివారం అర్ధరాత్రి దాటిన తర్వాత నిద్రిస్తున్న మహిళ మెడలోని పుస్తెలతాడు చోరీకి గురైంది. చినగుడబలోని తల్లిదండ్రులు ఇంటి వద్ద ఉంటున్న ముడిల రాజకుమారి నిద్రిస్తున్న సమయంలో గుర్తుతెలియని వ్యక్తి తన మెడలో నుంచి దాదాపు మూడున్నర తులాల పుస్తెలతాడును తెంపుకొని వెళ్లిపోయాడని స్థానిక ఎస్సైఎం రాజేష్‌కు సోమవారం ఫిర్యాదు చేశారు. పుస్తెలతాడును మెడలో నుంచి తీస్తున్న సమయంలో మెలకువ వచ్చి వెంటనే కేకలు వేయడం జరిగిందని అయితే అప్పటికే తెంపుకొని పారిపోతున్నాడని బాధితురాలు తెలిపారు. ఈ మేరకు సంఘటనా స్థలమును ఎస్సై రాజేష్ పరిశీలించారు.

గ్రామీణ వైద్యుల సంక్షేమానికి కృషి

ప్రజాశక్తి- విజయనగరం

స్థానిక పిఎస్ఆర్ కాంప్లెక్స్ వద్ద ఏర్పాటు చేసిన గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం జిల్లా కార్యాలయం మొదటి వార్షికోత్సవ వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. ఇందులో భాగంగా స్వచ్ఛంద రక్తదాన శిబిరం ఏర్పాటు చేసి సుమారు పది యూనిట్లుకు పైగా రక్తం సేకరించారు. ఈ సందర్భంగా జోనల్ అధ్యక్షులు జంగం జోషి మాట్లాడుతూ జిల్లా కార్యాలయం ద్వారా సామాజిక కార్యక్రమాలు విస్తృతం చేస్తున్నామన్నారు. జిల్లా అధ్యక్షులు గెద్ద చిరంజీవి మాట్లాడుతూ ఆర్ఎంపి వైద్యులకు నిత్యం కార్యాలయం అందుబాటులో ఉంటుందన్నారు. కార్యక్రమంలో జోనల్ గౌరవ అధ్యక్షులు ఎం.తిరుపతిరావు, ఉపాధ్యక్షులు అల్లాడి త్రినాధరావు, కార్యవర్గ సభ్యులు వాల్లే గౌరినాయుడు, జిల్లా సహాయ కార్యదర్శి మక్కువ రమణ, ఆదినారాయణ, అంజన్ రాయ్, బొబ్బిలి శంకరరావు, కోశాధికారి ఉమాశంకర్, భవాని, ఝాన్సీ పాల్గొన్నారు.